

# రష్యన్ విప్లవం

రోజా లగ్జంబర్గ్

# రష్యన్ విప్లవం

## రోజా లగ్జంబర్గ్

అనువాదం

ఎన్. అంజయ్య

సమీక్ష ప్రచురణలు

ప్రచురణ సంఖ్య:3

ఆగష్టు2004

కాపీలు:500

ప్రతులకు:
సోషల్ సైన్సెస్ ట్రస్టు
ఎఫ్ 1, స్వర్ణ ఎపార్టుమెంట్స్
మెరిస్ స్టెల్లా కళాశాల ఎదురు
రామచంద్రనగర్
విజయవాడ -520 008

ముద్రణ:
డాన్ బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్
రింగ్ రోడ్ , గుంటూరు-7



రోజా లగ్జంబర్గ్ (1871 - 1919)

## విషయ సూచిక

ముందుమాట ....................................................................5

రోజా లగ్జంబర్గ్: జీవితం - కృషి ...............................................7

పరిచయం .......................................................................40

రష్యన్ విప్లవం...................................................................46

1 రష్యన్ విప్లవ మౌలిక ప్రాధాన్యత ..................................47

2 బోల్షివిక్ భూవిధానం .....................................................61

3 జాతుల సమస్య ............................................................67

4 రాజ్యాంగ పరిషత్.........................................................76

5 ఓటు హక్కు సమస్య.......................................................82

6 నియంతృత్వ సమస్య .....................................................86

7 అవినీతి వ్యతిరేక పోరాటం ..............................................91

8 ప్రజాస్వామ్యం- నియంతృత్వం.........................................94

వివరణలు .......................................................................99

# ముందుమాట

మా తొలి ప్రచురణ 'ఆంటోనియో గ్రాంసీ: జీవితం- కృషి' అనే పుస్తకానికి వ్రాసిన 'మా మాట'లో ప్రచురణ లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొనటం జరిగింది. కమ్యూనిజం అనే మహత్తర లక్ష్యాన్ని వాస్తవీకరించాలంటే, మార్క్సిజంతో పాటు శాస్త్రీయ, భౌతిక వాద ప్రతివాదనలు చేసిన ఇతర ధోరణులను కూడా ఆకళింపు చేసుకుని మరింత సమగ్ర ప్రాపంచిక దృక్పథ ప్రాతిపదికగా కృషి సల్పవలసి వుంటుందని, ఈ దిశగా పయనించడానికి నిరంతర అధ్యయనం అవసరమని పేర్కొనడం జరిగింది. ఇందు నిమిత్తమై, మానవజాతి మేధోవికాసంలో మైలురాళ్ళనదగిన విలువైన రచనలు, భావాలు తెలుగు పాఠకలోకానికి అందుబాటులో లేని కొరతను తీర్చడానికి మా వంతు ప్రయత్నంగా ఈ ప్రచురణలను ప్రారంభించడం జరిగింది.

'ఆంటోనియో గ్రాంసీ: జీవితం-కృషి' తదుపరి 'నూటయాభై సంవత్సరాల కమ్యూనిస్టు ప్రణాళిక' అనే వ్యాససంకలనాన్ని రెండో ప్రచురణగా తీసుకురావడం జరిగింది.

మూడో ప్రచురణగా 'రష్యన్ విప్లవం'పై రోజా లగ్జంబర్గ్ వ్రాసిన విమర్శనాత్మక పరిశీలనను తెలుగులో ప్రచురిస్తున్నాము మేరీ అలిస్ వాటర్స్ సంపాదకత్వం వహించిన "Rosa Luxemburg speaks" అనే సంకలనం ఈ అనువాదానికి ఆధారం. ఈ రచన అసంపూర్తిగా వుండిపోయిందనీ, ఇందులోని కొన్ని అభిప్రాయాలను రోజా లగ్జంబర్గ్ తర్వాత సవరించుకున్నారన్న వాదనలున్నాయి. అయితే అసంపూర్తి రచనగా అనిపించకపోవడమే కాక, రష్యన్ విప్లవంలో, బోల్షివిక్కుల

విధానాలలో ఇమిడివున్న సమస్యలపై ఈ రచన వెలుగును ప్రసరిస్తుంది బోల్షివిక్కుల విధానాలలోని సానుకూల అంశాల పట్ల అత్యున్నతమైన ప్రశంస, ప్రతికూల అంశాలపట్ల నిశితమైన విమర్శ ఈ రచన విశిష్టత. ఈ పారదర్శక అధ్యయన పద్ధతికి విరుద్ధంగా విప్లవోద్యమాలలోని ప్రతికూల అంశాలను చూడ నిరాకరించడం లేక వాటికి అసంబద్ధ సమర్ధనలు ప్రతిపాదించడం చివరికి ఆత్మహత్యా సదృశంగా మారింది. సోవియట్ యూనియన్ పతనాన్ని అర్ధం చేసుకోవడానికి రష్యన్ విప్లవ క్రమాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయాలి. అట్టి అధ్యయనానికి, సోషలిస్టు భావనను పునరాలోచించే క్రమానికి ఈ రచనలోని ప్రతిపాదనలు దోహదం చేస్తాయని మేము భావిస్తున్నాం

ఈ రచనతో పాటు స్ఫూర్తిదాయకమైన రోజా లగ్జంబర్గ్ జీవితాన్ని, కృషిని గురించి ఏ.జగన్నాధరావు రాసిన సంక్షిప్త పరిచయ వ్యాసాన్ని కూడ అందిస్తున్నాము అయితే, ఆమె సైద్ధాంతిక అవగాహన గురించి, మరీ ముఖ్యంగా రాజకీయార్ధశాస్త్రంలో ఆమె కృషి గురించి, ఇందులో వివరంగా ప్రస్తావించడం సాధ్యం కాలేదు. ఇందుకోసం వేరే రచనలు రావలసిన అవసరం వుంది.

ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన మిత్రులు కె.చిన్నయసూరి, వి. అంజిరెడ్డి, బి. చంద్రశేఖర్, బి. తిరుపతిరావుకి ధన్యవాదాలు.

సమీక్ష

# రోజా లగ్జంబర్గ్: జీవితం - కృషి

**ఆధునిక విప్లవాత్మక మార్క్సిజం**
**ఆమె చేసిన విశిష్టమైన అనుదానం**
**-పీటర్ సెటిల్**

**ఆమె విప్లవపు పదునైన కరవాలం, సజీవ జ్వాల.**
**-క్లారా జెట్కిన్**

## రాజకీయ తొలిదశ

మానవజాతి ప్రస్థానంలో, వివిధ చారిత్రక దశలలో, సమాజ స్వరూప స్వభావాల్ని సమూలంగా మార్చి తద్వారా మరింత మానవీయమైన, ఆదర్శవంతమైన సమాజాన్ని ఆవిష్కరించేందుకు కృషి సల్పిన అత్యుత్తమ విప్లవకారుల్లో రోజా లగ్జంబర్గ్ ఒకరు. మార్క్సిజం వెలుగులో శ్రామిక వర్గ విముక్తిని, సోషలిజాన్ని సాధించడం కోసం ఆమె తన జీవిత పర్యంతం కృషి చేశారు. పోలండ్, జర్మనీ ఆమె కార్యరంగాలు. రష్యన్ విప్లవ క్రమంతో ఆమెకు అత్యంత సన్నిహితమైన సంబంధం ఉంది. ఈ మూడు దేశాల సోషల్ డెమొక్రటిక్ పార్టీలలో ఆమెకు సభ్యత్వం వుండేది. విప్లవమే ఊపిరిగా జీవించడంలో లెనిన్, రోజా లగ్జంబర్గ్ ఒకే స్థాయికిచెందినవారు.

రోజా లగ్జంబర్గ్ పోలండ్‌లోని జమోస్క్ అనే పట్టణంలో 1871 మార్చి 5 న జన్మించారు. తండ్రి ఎడ్వర్డ్ లగ్జంబర్గ్, తల్లి లొవెన్‌స్టైన్ ముగ్గురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలలో రోజా అందరిలోకి చిన్నది. వారు యూదు మతస్థులు అయినప్పటికీ, కుటుంబంలో మత విశ్వాసానికి అంత ప్రాధాన్యత వుండేది కాదు. అప్పట్లో పోలండ్ రష్యన్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా జారు పరిపాలనలో వుండేది. ఎడ్వర్డ్ లగ్జంబర్గ్ పోలండ్ స్వేచ్ఛకోసం సాగుతున్న జాతీయ విప్లవోద్యమం పట్ల సానుభూతి కలిగి వుండేవారు. ఇంట్లో జర్మన్ సంప్రదాయ సాహిత్యంపట్ల ఆదరణ వుండేది.

జర్మన్, పోలిష్ భాషలు మాట్లాడేవారు రోజా అతి చిన్న వయసులోనే రష్యన్ భాషను నేర్చుకోవడం జరిగింది.

రోజా బాల్యంలోనే కుటుంబం జమోస్క్ నుండి పోలండ్ రాజధాని వార్సాకు మారింది. ఐదు సంవత్సరాల వయసులో రోజా తుంటికి సంబంధించిన తీవ్రమైన అస్వస్థతకు లోనై దాదాపు సంవత్సరకాలం మంచం పట్టింది అయితే సరైన చికిత్స జరగక, నడకలో కొంత అవిటితనం శాశ్వతంగా మిగిలిపోయింది. జబ్బుతో మంచం పట్టిన సమయాన్ని రోజా చదవడం నేర్చుకోవడానికి వినియోగించుకొన్నారు.

వార్సాలోని బాలికల పాఠశాలలో ఆమె విద్యనభ్యసించారు. 1887లో పాఠశాల విద్య ముగించారు. పాఠశాల విద్యలో కనబరచిన అసాధారణ ప్రతిభకు గాను స్వర్ణపతకం వచ్చింది. కాని అధికారులపట్ల 'తిరుగుబాటు ధోరణి' కనపర్చినందుకు గాను ఆ పతకం ప్రదానం చేయడం నిలిపివేశారు. పిమ్మట రెండు సంవత్సరాల పాటు వార్సాలో గడిపారు. అరెస్టు అనివార్యం కావడంతో, తన చదువు కొనసాగించడానికి 1889లో ఆమె స్విట్జర్లాండ్‌లోని జూరిఖ్‌కి వెళ్ళారు. అక్కడి విశ్వవిద్యాలయంలో చేరారు. తొలుత గణిత, ప్రకృతి శాస్త్రాలు అభ్యసించారు. తదుపరి న్యాయ శాస్త్రంలో కృషిచేశారు. 1897లో పోలండ్‌లో పారిశ్రామికాభివృద్ధి అనే అంశంపై సమర్పించిన పరిశోధనా వ్యాసానికి గాను రాజకీయ శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. జీవితకాలం సాగిన అధ్యయనంలో రాజకీయ శాస్త్రం, అర్ధశాస్త్రం, చరిత్రలలో సాధించిన అపారమైన విజ్ఞానంతో పాటు భూవిజ్ఞానశాస్త్రం, మానవ జాతుల శాస్త్రం (Ethnology),వృక్షశాస్త్రం,పక్షిశాస్త్రం (Ornithology) మొదలైన వాటి అధ్యయనంలో ఆమె అమితమైన ఆసక్తి కనబరిచారు. కళలు, సాహిత్యంపట్ల నిర్దుష్టమైన అభిప్రాయాలు వుండేవి. సాహిత్యంలో ఆమె ప్రాచీన ప్రామాణిక రచనలపట్ల మొగ్గు చూపేవారు.

రోజా లగ్జంబర్గ్‌కి తొలినుండి రాజకీయాలపట్ల ఆసక్తి ఉండేది. మొదటి దశలో పోలండ్ లోని ప్రొలెటేరియట్ పార్టీలో చేరారు. ఈ పార్టీ రష్యాలోని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=494**